# హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్



*నల్గొండ జిల్లా బ్యూరో*

విజయవాడ నుంచి హకీంపేట వెళుతున్న ఆర్మీ హెలిక్టాపర్ సాంకేతిక కారణాల వల్ల చిట్యాల రెవిన్యూ పట్టణ పరిధిలోని మెండే సైదులు వ్యవ సాయ క్షేత్రంలో గల పంట పొలాల్లో బుధవారం అత్యవసరంగా ల్యాండ్ అయింది. ముగ్గురు ఆర్మీ అధికారులతో విజయవాడ నుంచి అకింపేట వెళుతున్న ఆర్మీ హెలికాక్టర్‌లో సాంకేతిక లోపం ఏర్పడడంతో గమనించిన పైలట్ హెలికాప్టర్‌ను మెండే సైదులు వ్యవ సాయ క్షేత్రంలో దింపారు. వెంటనే హైదరాబాద్ నుండి టెక్నీషియన్స్‌ను పంపించి రిపేర్ చేయడంతో సాయంకాల బయలుదేరి వెళ్లింది. వరదబాధితుల సహాయం కోసం జైపూర్ నుండి నుండి విజయవాడకు 5 ఆర్మీ హెలికాప్టర్లు వెళ్లి అక్కడ ప్రజలకు ఆర్మీ అధికారులు సహాయం చేసి తిరుగు ప్రయాణంలో ఐదు ఆర్మీ హెలికాప్టర్లో ఒక ఆర్మీ హెలికాప్టర్‌కు సాంకేతిక లోపం వల్ల పైలట్ అత్యవసర ంగా సురక్షిత ప్రదేశంలో ల్యాండ్ చేశారు.


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 06, సెప్టెంబర్ 2024 పేజీలు - 8


# సమాజానికి ఆణిముత్యాలు లాంటి పౌరులను అందించాలి

- గురువులు దేవునితో సమానం - ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు - మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- విద్యార్ధులను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలి - కవి, రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం - పాల్గొన్న ఎంపీలు, ఎమ్మెల్యేలు







*నల్గొండ జిల్లా బ్యూరో*

ఉపాధ్యాయులు పట్టుదలతో పనిచేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను తయారు చేయవచ్చని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నల్గొం డ జిల్లా కేంద్రంలోని గుండగోని మైసయ్య ఫంక్షన్‌హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్స వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. కవి, రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్, ఎంపీలు, ఎమ్మె ల్యేలు కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో కలిసి ఉపాధ్యాయుడు, భారత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రసటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురువులు దేవునితో సమానమని, ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నార ని మంత్రి అన్నారు. తనకు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినప్పుడు దేవాల యాలను సందర్శించిన అనుభూతి కలుగుతుందని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు కనిపిస్తున్నాయని, కొన్ని పాఠశాలల్లో విద్యార్ధుల కంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉందని, ఇలాంటి పరిస్థితులు మారాల్సిన అవసంర ఉందన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు టీచర్లు తమ సొంత పిల్లలను చదివించినట్లుగానే విద్యార్ధులను, చదివించాలని టీచర్లు పట్టుదలతో పనిచేస్తే ఆణిముత్యాల లాంటి పౌరులను తయారు చేయవచ్చని అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం టుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన కవి, రచయిత, రాజ్యసభ సభ్యుడు కోడూరి విశ్వవిజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్ధులుగా మారాల్సిన అవసంర ఉందన్నారు. నేను నుండి మన అనే మనస్తత్వా న్ని విద్యార్ధుల్లో కల్పించాలని, అలాంటి సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్ధులకు నేర్పించాలని చెప్పారు. ఢిల్లీలో పబ్లిక్ పాఠశాలల్లో సీట్లు దొరకడం లేదని అన్ని పాఠశాలల్లో ఆ విధమైన పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి స్వాగతోపన్యాసం చేయగా ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో రవి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పార్లమెంట్ సభ్యులు, ముఖ్య అతిథులు ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# నెమలిపురి ఎస్సీ గురుకుల విద్యార్థుల అవస్థలు

**ఆరుబయటే, స్నానాలు కాలకృత్యాలు**

**కిలోమీటర్ దూరంలో ఉన్న కాల్వకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు**

**అమ్మ ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు వేడుకలు**



వాటర్ ట్యాంక్ వద్ద మురికి గుంతల్లో విద్యార్థుల అవస్థలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ పరిధిలోగల నెమలిపురి సోషల్ వెల్ఫేర్ ఎస్సీ గురుకుల పాఠశాల వసతి గృహ విద్యా ర్థుల అవస్థలు వర్ణనాతీతం. కురిసిన నేపథ్యంలో ఆ ప్రాంతమంతా బురదమయంతో దుర్గంద భరితంగా ఉంది. వర్షాల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపో వడంతో తాగునీరు లేక అవస్థలు పడుతున్నారు. రాత్రి నుండి వర్షం కారణంగా కరెంటు లేకపోవడం తో కాలనీ సమీపంలోని కాలువ వద్దకు వెళ్లి కాలకృ త్యాలు తీర్చు కోడంతోపాటు

మిగతా 2లో

**భువనగిరిలో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి**

# నకిలీ వస్తువులను, జీరో దందాను నిర్వహిస్తున్న రాజస్థాన్ వ్యాపారులు

- ★ వినియోగదారులకు తెల్ల కాగితాలపై బిల్లులు
- ★ జీరో దందా నిర్వహిస్తున్న ఇతర రాష్ట్రాల వ్యాపారులు
- ★ ప్రభుత్వ ఆదాయానికి (జీఎస్టీ)గండికోడుతున్న వ్యాపారులు
- ★ అటువైపు చూడని కమర్షియల్ టాక్స్ అధికారులు

యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిధి : ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల పేర్లతో నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు హార్డ్వేర్ వస్తువులను విక్రహిస్తు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ బిల్‌ను.....కనీసం ఆ దుకాణా లకు సంబందించిన పేర్లతో బిల్లులు కూడా రాసి ఇవ్వడం లేదు.కేవలం తెల్లకాగితంపైన వినియోగదారులకు వస్తువులకు సంబందించిన బిల్లులను వేసి నగదును వసూలు చేస్తున్నారు. రాజస్దాన్ వ్యాపారుల నకిలీ వస్తువు లు జీరో దందాతో

మిగతా 2లో



# బిజెపి ఎస్సీ మోర్చా హైదరాబాద్ ఇన్చార్జిగా నకిరేకంటి మొగులయ్య



రామన్నపేట, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా హైదరాబాద్ నగర ఇన్చార్జిగా రామన్నపేట పట్టణానికి చెందిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్యను నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నకరేకంటి మొగులయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధిష్టానం నాపై నమ్మకం ఉంచి హైదరాబాద్ భాగ్యనగర ఇన్చార్జిగా నియమించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు దళితుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని ఆయన సందర్భంగా తెలిపారు. నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డికి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. బిజెపి జిల్లా పదాధికారిగా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నానని, నకరేకంటి మొగులయ్య తెలిపారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఎడ్ల మహేందర్ రెడ్డి, వెల్లంకి మాజీ సర్పంచ్



రామన్నపేట, మేజర్ న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామానికి చెందిన అవనగంటి గోపాల్ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న వెల్లంకి మాజీ గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి, గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవనగంటి గోపాల్ కుటుంబానికి భవిష్యత్తు లో తమ వంతు సహకారం అందిస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని, ఎడ్ల సుదర్శన్ అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, ఎడ్ల నరేందర్ రెడ్డి,పిట్టా మహేందర్ రెడ్డి, అవనగంటి మల్లేశం, అవనగంటి బిక్షం,ఎడ్ల కృష్ణా రెడ్డి,మంగ శ్రీశైలం, బలికి నర్సింహా,ఇసం ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో వెల్లంకి గ్రామానికి చెందిన అవనగంటి గోపాల్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకు న్న వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు, నాయకులు ఎడ్ల సురేందర్ రెడ్డి, నకరకంటి రవీందర్, కర్రే రమేష్, ఎడ్ల సంజీవరెడ్డి, తాటిపాముల కిరణ్,సాగార్ల సైదులు,అవనగంటి హరీష్, అవనగంటి మల్లేష్, గణేష్ మల్లేష్ పాల్గొన్నారు.





# నేడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాక

## వరద ప్రాంతాలలో పర్యటించనున్నట్లు పార్టీ నాయకులు వెల్లడి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలంలోని తొగర్రాయి కూచిపూడి గ్రామాల తో పాటు కోదాడ పట్టణంలో ఇటీవల వార్ధం గురైన ప్రాంతాల లో కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మధ్యాహ్నం రెండు గంటలకు పర్యటించనున్నట్లు భారతీయ జనతా పార్టీ కోదాడ టౌన్ అధ్యక్షుడు సాతులురి హనుమంత రావు తెలిపారు. గురువారం జరిగిన పార్టీ సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని బండి సంజయ్ పర్యటన విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దుగ్గి వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి పురుషోత్తం పోలింగ్బూత్ అధ్యక్షుడు శ్రీహరి పాల్గొన్నారు.

# నెమలిపురి ఎస్సీ గురుకుల విద్యార్థుల అవస్థలు

(మొదటిపేజీ తరువాయి)



హాస్టల్ బయట వరదలో రోడ్డుపైన కాలకృత్యాలకు వచ్చిన విద్యార్థులు



హాస్టల్ బయట కాలువ వద్ద నుండి బకెట్లతో నీళ్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు

అక్కడే స్థానాలు చేయవలసిన పరిసితి ఏర్పడింది. ఇకపోతే ఇద్దరూ విద్యార్థులు కలిసి ఒక బకెట్ నీళ్ళు తిన్న ప్లేట్లు కడిగేందుకు కిలోమీటర్ దూరం మోసుకుంటూ వెళ్తున్నారు. ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు ఉండగా మొత్తం విద్యార్థులు 532 మంది చదువుకుంటున్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ వర్షం వచ్చినన్ని రోజులు కరెంటు పోయి అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని విద్యార్థులు వాపోయారు. ఇంత జరుగుతున్న అక్కడి అధికారులు మాత్రం విద్యార్థుల ఇబ్బందులు చూపక పోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు. నియోజకవర్గ ప్రజలను సొంత బిడ్డల్లా చూసుకుంటున్న అమ్మ ఎమ్మెల్యే తమ బాధలు ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.

# నకిలీ వస్తువులను, జీరో దందాను నిర్వహిస్తున్న రాజస్థాన్ వ్యాపారులు

(మొదటిపేజీ తరువాయి)

భువనగిరికి కరిలీ మకిలి అంటుకుంది.భువనగిరిలోని ఎన్ఐసి ఆఫీస్ లైన్‌లో,పాత బస్టాండ్‌లో, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా,ఇలా పలుచోట్ల వ్యాపార సామ్రాజ్యంను విస్తరించి, వ్యాపారంను మూడు పువ్వులుగా ఆరుకాయలుగా నిర్వహిస్తు,లోకల్ వ్యాపారస్తులకు తీవ్ర నష్టంను తీసుకు వస్తున్నారు. వీరంత ఒక యూనియన్‌గా ఏర్పాడి వ్యాపార సామ్రాజ్యంను కోనసాగిస్తున్నారు. ప్రముక కంపెనీ వస్తువు సుమారుగా ఎంఆర్‌పి ధర రూ॥150లు ఉంటే వీరు కేవలం రూ॥80లకు వినియోగదారులకు విక్రహిస్తు, ఎలాంటి బిల్లు ఇవ్వకుండ, కేవలం తెల్లకాగాతంపైన రాసి ఇస్తున్నారు.అది ఎమని అడిగితే జీఎస్టీ బిలు కావాలంటే ఎంఆర్‌పి ధరలకే ఇస్తామని అంటున్నారు. వీరి వలన స్దానిక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.ముఖ్యంగా ఎలక్ట్రిషన్లకు, కార్పెంటర్లకు కమీషన్‌లు ఇవ్వడంతో తమ వ్యాపారంను చక్కదిద్దుకుటంన్నారు. ఈ వ్యాపారులు స్టేట్,సెంట్రల్ గుడ్ సర్వీస్ టాక్స్‌కు ఎగనామం పెడుతున్నారు.ఎలక్ట్రానిక్ వస్తువులకు 18శాతం జీఎస్టీ చెలిస్తే,రాష్ట్రంనకు 9శాతం,కేంద్రానికి 9శాతం కట్టాల్సింటుంది.దీనితో లోకల్ వ్యాపారస్తులు వ్యాపారాలు లేకుండ ఆర్దికంగా ఎదగలేకపోతున్నారు.అయితే గత 5,6 సంవత్సరాల క్రితం భువనగిరికి వచ్చిన ఇతర రాష్ట్రాల వారు కేవలం అర్దికంగా నిలదొక్కుకుని ఆస్తులను భారిగా సమకూర్చుకుంటున్న,ఇక్కడి వ్యాపారులు నష్టాలతో దిగాలుగా ఉన్నారు.ఒకవైపు నకిలీ వస్తువులు,మరో వైపు ప్రభుత్వానికి జీఎస్టీ కట్టకుండ ,ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకునే వారు కరువైనారు.కమర్షియల్ టాక్స్ అధికారులు ఈ వ్యవహారంపై పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది.ఇప్పటికైన ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారాలపై నిఘా పెట్టి,వారి మోసాలను నుండి ప్రజలను అరికట్టాలని స్దానికులు కోరుకుంటున్నారు.

# హనుమాన్ గుడికి భూ దానం చేసిన రావుల శీనుకి గ్రామస్తులు ఘన సన్మానం




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని జక్కలవారిగూడెంలో నూతన హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం గ్రామానికి చెందిన రావుల శీను గౌడ్ 2 గుంటల భూమినీ భూదానం చేశారు. తాజా మాజీ సర్పంచ్ జక్కలి శ్రీను యాదవ్ ఆధ్వర్యంలో గురువారం రావుల శీను గౌడ్‌ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం అధ్యక్షులు జక్కల మల్లయ్య, ఉపాధ్యక్షులు కృష్ణ, దోటి రమేష్, జక్కల మల్లేష్, మాజీ వార్డ్ నెంబర్ జక్కల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన పగిల్ల సతీష్ కుమార్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చలిమెడ గ్రామానికి చెందిన గాదపాక లావణ్య భర్త లింగస్వామి ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందినారు.మాజీ మంత్రివర్యులు హరీష్ రావు సహకారంతో మంజూరు అయన రూ. 45,000/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అదేశానుసారం గురువారం బిఆర్ఎస్ మునుగోడు మండల ప్రధాన కార్యదర్శి పగిల్ల సతీష్ కుమార్ కుటుంబ సభ్యులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వనం అశోక్, వార్డు నెంబర్ మద్ది శంకర్, యువజన సంఘం నాయకుడు గంగనబోయిన శ్రీశైలం, గాదపాక సుధాకర్, వనం శేఖర్, గాదపాక ఎల్లయ్య, బాలరాజు భిక్షం, శంకరయ్య, లింగయ్య చాపల నరసింహ పాల్గొన్నారు.

# రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి




వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దుప్పెల్లి గ్రామం మధిర ఎర్రకాలువ గ్రామంలో రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం గ్రామ ప్రజలు స్థానిక తహశీల్దార్ కే శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముక్కెర లింగస్వామి మాట్లాడుతూ ఎర్రకాలువ గ్రామం నుండి దుప్పల్లి గ్రామం వరకు వెళ్ళుటకు రోడ్డు సరిగా లేక మూడు కిలోమీటర్ల దూరం వెళ్లలేక గ్రామ ప్రజలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, గ్రామంలో రేషన్ కేంద్రాన్ని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కెర ముత్తయ్య, ఎలుగు యాదయ్య, ఏలుగు మదార్, కీసరి యాదయ్య, కీసరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం పట్ల శ్రద్ధ వహించాలి

## సూపర్వైజర్‌లు పార్వతి, సుగుణ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రులు పిల్లలకి అందించే పోషకాహారం పట్ల శ్రద్ధ వహించాలని సూపర్వైజర్లు పార్వతి, సుగుణ అన్నారు. ఉమంతల పెల్లి, కురుమపెల్లి గ్రామాలలో పోషణ మాసం ప్రోగ్రాంలో భాగంగా ఆయా గ్రామపంచాయతీ పరిధిలో పోషకాహార ప్రాముఖ్యత గురించి, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన కల్పించారు పోషకాహార లోపం ఉన్న పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం, వారి పోషణస్థితి గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పిల్లలకు తల్లిపాలను రెండు సంవత్సరాల నిండే వరకు కొనసాగించాలని వారు పేర్కొన్నారు. ఉమంతల పెల్లి పంచాయతీ సెక్రెటరీ. కవిత, టీచర్ పద్మావతి, యూత్ సభ్యులు, ఆయాలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు. కురుమ పెల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ శమీం, ఆయాలు, ధనమ్మ, వెంకటమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా విజిత

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మారుతునున్న బోధనపద్దతులకు అనుగుణంగా నూతన సాంకేతికతను జోడించి బోధనలో వైవిధ్యాన్ని చూపిస్తూ విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా సులభంగా, బోదిస్తూ రాష్ట్ర ఉన్నత అధికారుల ప్రశంసలు పొంది ఈరోజు నల్గొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపిక అయిన ఎస్.విజిత ఎస్ఏజిల్లా కలెక్టర్, మంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. అవార్డు గ్రహీతను కురుమ పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ చారి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామస్థులు అభినందించారు.



# టాప్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్‌కు సన్మానం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ ఎల్ఐసి ఆఫీసులో టాప్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లను బ్రాంచ్ మేనేజర్ శివకృష్ణ ఘనంగా సన్మానించారు. 2024-25 సంవత్సరంలో మంచి వ్యాపారం చేయాలని, సికింద్రాబాద్ డివిజన్లోనే మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ఏ.ఒ. చందర్, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు శశికిరణ్, శ్రీనివాసరావు, ధనంజయ సత్తయ్య, భరత్ రెడ్డి, ఎల్ఐసి ఆఫీస్ సిబ్బంది అనిల్, ఏజెంట్లు రామ లక్ష్మయ్య, పోల అశోక్, కస్టమర్స్ తదితరులు ఉన్నారు.

# చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

## సిడిపిఓ లావణ్య కుమారి



మునుగోడు, మేజర్‌న్యూస్ : చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గర్భిణీ బాలింతలకు సిడిపిఓ లావణ్య కుమారి సూచించారు. గురువారం మండలంలోని జక్కలివారిగూడెం గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు చిన్న పిల్లలు పోషక విలువలు ఉన్న ఆకు కూరలు పాలు, గుడ్లు, చేపలు తీసుకోవాలన్నారు. గింజలు, రాగులు, జొన చిరుదాన్యాలు ప్రతిరోజు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.అనంతరం గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పోషణ అభియాన్ కార్యక్రమం మీద అవగాహన కల్పించారు. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరవని చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారనీ తెలిపారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్వా కేంద్రాలలో చేర్పించాలన్నారు. అదేవిధంగా ఐసిపిఎస్ ఆధ్వర్యంలో విసిపిసి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శివేష, జూనియర్ అసిస్టెంట్ భాగ్యరాజ్, ఐసిపిఎస్ రాము, స్కూల్ హెడ్మాస్టర్, అంగన్వాడి టీచర్ నాగలక్ష్మి, ఆయ, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ఆత్మీయ హిందూ సమ్మేళనం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా మాల్ మర్రిగూడ ప్రఖండ ఘనంగా వీటి నగర్ మాల్ ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో ఆత్మీయ హిందూ సమ్మేళనం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించి 60 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో షష్టిపూర్తి మహోత్సవం విశ్వహిందూ పరిషత్ మాల్ మర్రిగూడ ప్రఖండ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు మండల భాజపా నాయకులు పాల్గొన్నారు.

## మేడి ఎల్లయ్య మృతదేహానికి

# నివాళులు అర్పించిన సిఐటియు నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు మేడి పృధ్వి రాజు తండ్రి మేడి ఎల్లయ్య మృతి చెందారు, ఈసందర్భంగా సిఐటియు మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిడి వెంకట్ రెడ్డి, సిఐటియు నాయకులు ఎల్లయ్య మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి రాము, మండలమాజీ అధ్యక్షులు, బీంపాక ప్రవీణ్, బొడ్డు రమేష్, సాలయ్య,యాదమ్మ కిష్టయ్య నర్సింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చౌరస్తాలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి పిలుపు మేరకు యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని వినాయక చౌరస్తాలో జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా మాటలాడుతు అసిఫాబాద్ జిల్లాలో జైనూర్ గ్రామములో ఆదివాసి మహిళ మీద జరిగినటువంటి అత్యాచారాన్ని ,హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెల్పారు.కిరాతకుడైన షేక్ మాగ్దూంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఇకనైన తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వ కండ్లు తెరచి హోంశాఖకు మంత్రిని నియమించి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు.ఉచితాలు వద్దూ..మాకు ప్రాణాలు ముఖ్యం అని అన్నారు.గ్యారంటిలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో నీ గ్యారంటీలు ఏమైనాయని ఆగ్రహం వ్యక్తపరిచినారు.ఈ నిరసన కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మరిల్ల లక్ష్మి,మాధవి,రేఖ,చిత్రలేఖ,అర్చన పాల్గోన్నారు.

# జైహింద్ డిఫెన్స్ కాలేజీ సీజ్

## - పల్లగొర్ల మోదీరాందేవ్




భువనగిరి మేజర్‌న్యూస్ః ప్రభుత్వ అనుమతులు లేకుండ భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్న జైహింద్ డిఫెన్ కాలేజీపై బీసీ విద్యార్ది సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జిల్లా డిఐఈవో రమణి అధికారి దృష్టికి తీసుకుపోగ,అట్టి అధికారి ఎంక్వయిరీ నిర్వహించి,ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో అట్టి కాలేజీని సీజ్ చేసి అ కాలేజీలో చదువుతున్న విద్యార్దులను ప్రభుత్వ కాలేజీలో జైన్ చేసినారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్దుల తల్లిదండ్రులుబీసీ సంఘం నాయకులను అభినందించారు.

# అన్ని గ్రామాలకు బస్‌లను సమాయానికి నడపాలి

## - ఎస్ఎఫ్ఐ



భువనగిరి మేజర్‌న్యూస్ : భువనగిరి జిల్లా కేంద్రం నుండి అన్ని గ్రామలకు బస్‌లను సమయాని అనుకులంగా నడపాలని ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో భువనగిరి కంట్రోలర్ వైయస్ రావుకు వినతి పత్రంను ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాటలాడుతు పులిగిల్ల నుండి భువనగిరి కి వచ్చే బస్‌లు విద్యార్దుల సమయానికి రావడంలేదు అని అన్నారు.అదేవిదంగా కేర్చుపల్లి నుండి భువనగిరికి రావలసిన బస్ కూడ రావడం లేదు అని అన్నారు. బస్సులను వెంటనే తిరిగి ప్రారంబించాలని కోరారు.విద్యార్దులు పాఠశాల, కళాశాలకు వచ్చే పోయే సమయానికి బస్‌లను నడపాలని డిమాండ్ చేసారు. లేనిచో రాబోవు రోజులలో విద్యార్దులను సమీకరించి ఆర్‌టీసి బస్ డిపో ముందు ధర్నా కార్యక్రమమును నిర్వహిస్తామని తెల్పారు. ఈ కార్యక్రమములో నాయకులు ఉదయ్‌కుమార్, శ్వేత, స్వాతిక, హరిక, పూజిత తదితరులు పాల్గోన్నారు.

సూర్య



# గురువు ఆశీస్సులు పొందిన యువకులు



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : గురుబ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరంః గురు సాక్షాత్తు పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః గురుపూజోత్సవ సందర్భంగా రాజకీయ గురువు, మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి ఆశీస్సులు పొందిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్. నాగార్జునసాగర్‌లోని హిల్ కాలనీలో రాజకీయ గురువు, పెద్దలు మాజీ మంత్రి వర్యులు కుందూరు జానారెడ్డిని వారి నివాసంలో గురుపూజోత్సవం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, ఆశీర్వాదం తీసుకున్న యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, వీరి వెంట అడ్వకేట్ బెల్లం శ్రీనివాస్ యాదవ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్, రంగారెడ్డి, కంసాని తిరుమల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన సిడిపిఓ



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటరమణ గురువారం సందర్శించారు పోషణ మాసంలో భాగంగా మండల కేంద్రంలోని 7 అంగన్ వాడి కేంద్రాలలోని పిల్లలను వయసుకు తగ్గ బరువు లేని పిల్లలను ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రభుత్వ డాక్టర్ స్వర్ణలత పిల్లలకు పరీక్షలు నిర్వహించి డాక్టర్ మాట్లాడుతూ బరువు తక్కువ ఉన్న వయసుకు తగ్గ బరువు లేని ఎత్తుకు తగ్గ బరువలేని పిల్లలకు ఐరన్ సిరప్ ఆల్బెండజోల్ మాత్రలు వాడాలని తెలిపారు అనంతరం సిడిపిఓ మాట్లాడుతూ బరువు తక్కువ ఉన్న పిల్లల గురించి తల్లులకు వివరించి అదేవిధంగా గర్భవతులకు పిల్లల తల్లులకు పోషకాహారం గురించి వివరించి మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని, బాలామృతంతో పాటు పల్లి పట్టిలు నువ్వుల పట్టిలు ఇవ్వాలని సూచించారు ప్రతి నెల తమ పిల్లలు బరువును తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ గోదా ధనమ్మ అంగన్వాడి టీచర్లు బి.వసంత, జి.బాల విజయ జి పద్మావతి ఉపేంద్ర బి.సోమేశ్వరి సిహెచ్ సబిత హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎం ఆశా వర్కర్స్ గర్భవతులు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజేపీ నాయకుడు ఓరుగంటి రాములుకు వర్ధంతి

## కంచర్ల భూపాల్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ నాయకులు దివంగత



ఓరుగంటి రాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభలను పరామర్శించిన నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి.

# నికార్సైన కమ్యూనిస్టు యోధుడు మర్రి పెల్లి వెంకయ్య

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తన జీవితాంతం నికార్సైన అయినా కమ్యూనిస్టు యోధుడిగా మర్రిపెల్లి వెంకయ్య జీవించారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగా ర్జున రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు మర్రి పెల్లి వెంకయ్య(80) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా సిపిఎం చీదెళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చీదేళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన మర్రిపెల్లి వెంకయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు. చదువు, సంధ్య లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. చీదెళ్ళ గ్రామంలో అనేక నిర్బంధాలు, ఆటంకాలు, శత్రువుల దాడులు వచ్చిన వాటిని తిప్పి కొట్టడంలో వెంకయ్య ముందు ఉండేవాడని అన్నారు. శత్రువుల బారి నుండి కమ్యూనిస్టు పార్టీని, కార్యకర్తలను కాపాడడంలో వెంకయ్య చూపిన తెగువ మరువలేనిది అన్నారు. గ్రామంలో దొరలు, భూస్వాములు చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలుచేశారని అన్నారు.భూస్వాములు మరిపెల్లి వెంకయ్య పై అనేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన అదరకుండా, బెదరకుండా జైలు జీవితాన్ని గడిపారన్నారు. తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడు మరిపెల్లి వెంకయ్య అన్నారు.తన కుటుంబాన్ని మొత్తం కమ్యూనిస్టు పార్టీలో ఉంచడంలో ఆయన చేసిన కృషి మరువ లేనిదని అన్నారు. తన పెద్ద బిడ్డకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం పేరు తన కుమారుడికి కమ్యూనిస్టు యోధుడు కొండపల్లి సీతారాములు పేర్లు పెట్టాడనిఅన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడదాక కమ్యూనిస్టు యోధుడిగా నిలబడి ఆ గ్రామ ప్రజల మన్నుల చొరగొన్న మంచి వ్యక్తిత్వం కలిగిన మహా నాయకుడు వెంకయ్య అన్నారు. ఈ అంతిమ యాత్రలో ప్రజానాట్యమండలి కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.సిపిఎం మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిన్నపంగి నరసయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్ రెడ్డి, నాయకులు కొండమీది రాములు, జంపాల స్వరాజ్యం, వజ్జ శ్రీనివాస్ వెన్న వెంక రెడ్డి చినపంగి లచ్చయ్య గుడిపూడి వీరయ్య, చినపంగి వెంకన్న పొదిల వెంకన్న రాయిశెట్టి తిరపయ్య కొండమీది మల్సూరు ఇంద్ర పెల్లి రాంబాబు పాల్గొన్నారు.

# ఋణమాఫీ పై కుటుంబ నిర్ధారణ సర్వే

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పులిపల్పుల కస్టర్డ్ పరిధిలోనీ రైతులు ఋణమాఫీకి అర్హులై అయ్యి ఉండి రేషన్ కార్డు లేని రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఆధార్ కార్డు మరియు బ్యాంక్ వివరాలను తమ యాప్‌లో సెల్ఫి ఫొటోతో నమోదు చేసినారు. అనంతరం రుణమాఫీకి సంబంధించిన పలు అనుమానాలను రైతులకు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులిపల్పుల క్లస్టర్ ఏఈఓ మాధగోని నరసింహా గౌడ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత



రామన్నపేట, మేజర్‌న్యూస్ : గత నెల 24వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ చిప్పలపల్లి కిష్టయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నీర్మెంల జాంబవ మహాసేన, నీర్మెంల గ్రామంలో ఆగస్టు 24వ తేదీన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన చిప్పలపల్లి కిష్టయ్య కుటుంబానికి జాంబ మహాసేన సభ్యులు అండగా నిలబడి వారి కుటుంబ సభ్యులకు 14వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జాంబవ మహాసేన అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవి, నోముల సుదర్శన్, నోముల మల్లేష్, నోముల లింగయ్య, నోముల విష్ణు, చిప్పలపల్లి ఉపేందర్, చిప్పలపల్లి నరసింహ, నోముల థామస్, చిప్పలపల్లి చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు స్వీకరించిన గుట్ట ఎంపీడీవో



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉత్తమ ఎంపిడివోగా స్వాతంత్ర్య దినోత్సవమున అవార్డు స్వీకరించిన యాదగిరిగుట్ట ఎంపిడివో కె.నవీన్ కుమార్‌ని, ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అభినందించి, సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు మాజీ ఎంపీపీ గందమల్ల అశోక్, సైదాపూరు మాజీ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, కానుగ బాలరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగాసాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసిం హ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 14,10,624.



# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు




కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని ఎస్‌కెవిఎస్ జీనియస్ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వివిధ వేషధారణలు, ఆటపాటలు అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యేకుల అనిత సురేష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని జరిపూ గురుపూజోత్సవం ఎంతో పవిత్రమైందని, విద్యార్థుల జీవితాల్లో అంధకారాన్ని పారద్రోలి వెలుగులు నింపే గురుతర బాధ్యత గురువులదేనని, విద్యార్థుల అందమైన భవిష్యత్‌కి గురువులు బాటలు వేస్తారని, అలా ఎంతో మంది ప్రతిభావంత విద్యార్థులను సమాజానికి అందించే గురువులు బాటలు వేస్తారని, అలా ఎంతో మంది ప్రతిభావంత విద్యార్థులను సమాజానికి అందించే గురువులను ఎప్పటికయినా గౌరవించే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ యంఈవో యేకుల సామేల్ పాఠశాల కరస్పాండెంట్ విజయ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**చండూర్ :** స్థానిక సన్‌షైన్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి






సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను సత్కరించి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ తల్లి, తండ్రి తర్వాత స్థానాన్ని పొందినటువంటి గురువులను మనం జీవితాంతం గుర్తుంచుకోవాలని వారు చెప్పే మాటలను ఆదేశాలుగా స్వీకరిస్తూ మన నిజ జీవితంలో వాటిని పాటించడం ద్వారా అత్యంత ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చని చెబుతూ తనకి బోధించిన గురువులను, తన పాఠశాలలోని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా కొనియాడుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుప్మ, ప్రిన్సిపల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపల్ వినయ్ కుమార్, లతీఫ్‌పాషా, పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



**గుండాల :** గురువారం బండకొత్తపల్లిలో డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులను జ్ఞానవంతులుగా, సౌమ్యులుగా, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేటువంటి బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయునిపై ఉందని, అలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను దేశ ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ను ప్రతి ఉపాధ్యాయులు తన భుజాన వేసుకొని ముందుకెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, అరటి పళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు సుధాకర్ ఉపశ్రీ శ్రీధర్ పాల్గొన్నారు.

**భువనగిరిటౌన్ :** భువనగిరి పట్టణంలోని ప్రముఖ ప్రైవేట్ విద్యా సంస్థ సాధన ఉన్నత




పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జిట్ట ధనప్‌రెడ్డి మాటలాడుతు సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. గురువు అంటే టార్చర్ కాదు.. మంచి ఫ్యూచర్ అని తెల్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత మాటలాడుతు గురువ తరవు లాంటి వారు అని తరువు తపమేప్పుడు ఇతరుల కొరకే గురువు గుబు లెప్పుడు శిష్యుల కొరకే, ఫలాలను పంచి తృప్తి చెందడమే తరువుకెరక అని అదేవి దంగా ఉపాధ్యాయులు కూడ విద్యను పంచి తృప్తి చెందుతారు అని అన్నారు.ఈ కార్యక్రమములో పుట్ట రవి,పెద్ది వెంకట్‌రెడ్డి, స్వప్న, భవాని తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** గొట్టిపర్తి ఉన్నత పాఠశాలలో గురువారం భారత తొలి ఉపరాష్ట్రపతి



సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు .దేశ భవిష్యత్తు తరగతి గదిలోని పునాది వేసుకుంటున్నాను గుర్తు చేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం



లో కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుంగ సంజీవ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు, భారతరత్న, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, తత్వవేత్త అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణ భారతదేశానికి చేసినటువంటి సేవ గురించి, ఆయన విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవను, అధ్యాపకులను ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వుప్పుల నరసింహారావు, దొడ్డి అశోక్ కుమార్, అధ్యాపకులు పున్నారావు, వెంకట్ రెడ్డి, కిరణ్, శ్రీకాంత్, నగేష్, నిర్మల, కవిత, రాజేశ్వరి, జానయ్య, ఉమారాణి, కరుణ, నాగమణి, పరశురాములు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని సిరిపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తన చిన్ననాటి గురువు మల్లయ్య,



హిందీ టీచర్ ను, ఎస్ఐ, పి.మల్లయ్య మర్యాదపూర్వకంగా శా లువాతో ఘనంగా సన్మా నించారు. ప్రతి ఒక్కరూ తాను ఏ స్థాయిలో ఉన్నతనకు విద్యాబుద్ధులు నేర్పిన గురు వులను మర్చిపోవద్దుఅని, ఎస్ఐ, పి.మల్లయ్య అన్నారు. ఈకార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**నాగార్జునసాగర్ :** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ




దినోత్సవాన్ని గురువారం సాగర్ హిల్ కాలనీ న్యూ కిడ్స్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. అనంతరం ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహ ఉపాధ్యాయులు నాగరాజు, మంగాదేవి, హుస్సేన్ బి.హసీనా, మల్లిక, నిహారిక, పాపమ్మ, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని గురువారం ప్రైవేటు భవిత జూనియర్, డిగ్రీ





కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అధ్యాపకులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం విద్యార్థులు అధ్యాపక బృందానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల డైరె క్టర్ పల్సర్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది ప్రపంచానికే రోల్ మోడల్ ప్రతి ఒక్కరికి శిక్షణ ఇచ్చి అత్యున్నత స్థానానికి చేర్చేది విద్య నిస్వార్థంతో చీకటిలో ఉన్నటువంటి వ్యక్తిని వెలుగులోకి నడిపించే ఉన్నత శిఖరాలను చేరడానికి అందించేది విద్యా గురువులు నేటి సమాజంలో విద్యార్థులు గురుత బాధ్యత ప్రకారం చెప్పేటువంటి సూచనలు పాటించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, వెంకట్‌గౌడ్, రాంబాబు, శంకర్ గౌడ్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**శాలిగౌరారం :** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి




రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జెవిఎంజె హైస్కూల్‌లో గీతాంజలి స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శాలిగౌరారం జడ్పీ హైస్కూల్ 1986-87 పూర్వ విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జమ్ము రమేష్, జోగు శ్రీనివాస్, బొడ్డు యాదగిరి, కర్నాటి వెంక న్న, శ్రీనివాస్, బందారు యాదగిరి, భువనగిరి యాదగిరి, జెవిఎంజె స్కూల్ ఇంచార్జ్ పంతంగి జానయ్య, ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య, ఉపాధ్యాయులు కే. శివశంకర్, అబ్దుల్ సలాం, యాదయ్య, ఖాజా వెంకటమ్మ, ఉమారాణి, నాగలక్ష్మీ, సత్యవతి, గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ దొంతూరి పరమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ పిల్లలు అందరూ పాఠశాలకు తప్పకుండా హాజరుకావాలని, అన్ని పాఠ్యంశాల్లో మంచి ప్రగతిని సాధించి, స్కూల్ పేరును తీసుకురావాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థులు చిట్టబోయిన ప్రవీణ్, చాడ. రాజు, పాఠశాల ఉపాధ్యాయులు సంగి ఇస్తారి, జె. అనుపమ, పాఠశాల పిల్లలకు క్రీడా దుస్తులను పంపిణీ చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, లింగేశ్వరరావు, సుకన్య, జోసోఫ్, శ్రీధర్, లక్ష్మణ్, సౌజన్య, కరుణాకర్, ఉపాధ్యా యులు, ఉపాధ్యానీయులు, విద్యార్థులు, విద్యార్థినీయులు తదితరులు, పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని లింగాల గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు దొంగరి





గోపికృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్య బోధిస్తున్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. అంతకుముందు దేశ రెండవ రాష్ట్రపతి, భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవనీయ వృత్తిగా ఎంచబడుతుందని, తాము కరిగిపోతూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. సన్మానం పొందిన వారిలో పాఠశాల ప్రనోపాధ్యాయులు వి.యుగంధర్, కోటేశ్వరరావు, గోవింద్, ఉపాధ్యాయులు ఎండి జమాల్ షరీఫ్, ఖాసీం, సైదా, మాధురి, భవాని, శివశంకర్, ఉండగా కార్యక్రమంలో విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** గురుపూజోత్సవం సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు ఆర్చాల బావి అంగన్వాడీ కేంద్రంలో బాల బాలికలకు పలకలు కాపీలు పెన్సిల్లు ఇవ్వడం జరిగింది. అనంతరం అంగన్వాడి టీచర్ ఎండి కుషిత బేగం, అంగన్వాడి ఆయా సైదమ్మకి శాలువాలతో సన్మానించి మెమొంటోలు బహుకరించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ అధ్యక్షులు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భక్తాంజనేయ సేవా సంస్థ ముఖ్య సలహాదారుడు రుద్రాక్షి నరసింహ గారు భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ కార్యదర్శి మాద సైదులు, ఆశా వర్కర్ సరిత, తదితరులు పాల్గొని గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన



వేడుకలు ఆయా స్కూళ్లలో నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని ది రెయిన్బో గ్రూప్ఆఫ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి, పదవ తరగతి విద్యార్థులు గురువులను సన్మానించారు. అకాడమిక్ డైరెక్టర్ ఖాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం, స్కూల్ ఇన్చార్జి సర్ఫరాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు కలమ్మ, శంకర్, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు. శాంతిని కేతన్ పాఠశాలలో గురువులను ఘనంగా సన్మానించారు. కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ బోదాస్. శ్రీనివాస్, పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. పోలేపల్లి రాంనగర్ బ్లూమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన్సూర్ ఖాన్, రాములు, శేఖర్, సుధాకర్, సైదులు, కళావతి తదితరులు ఉన్నారు. గోడకండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న సెంటు మైకేల్ స్కూల్ కురుమేడు సెంటు మేరీ స్కూల్, కురుమేడు నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ సమక్షంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ అనంతల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యయని ఉపాధ్యాయులు వంశీకృష్ణ, పాండు, సంధ్య, రాణి, నజియా, కావ్య, మాలతి, రోజి, జుమేరి, మల్లికా, అమ్రిన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి దంపతులు, సినిమా డైరెక్టర్ కంకణాల గోపీనాథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, భాజపా మండల అధ్యక్షుడు శివర్ల రమేష్, వివిధ పార్టీల నాయకులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

**నూతనకల్ :** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ



దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు సత్ప్రవర్తన, పెద్దలపట్ల ఏ విధమైన గౌరవభావాలను కలిగి ఉండాలి, జీవితంలో ఎదగాలంటే విద్యార్థి దశ నుండే ఏ విధమైన కృషి, పట్టుదల కలిగి ఉండాలి అనే విషయాలను తెలియ చేయడంతో పాటు, ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను, విశేషతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, యశ్వంత్, మతిన్,రాజేశ్వరి, సౌమ్య, రాజేశ్వరి, నవ్య, హేమ, మౌనిక, అనూష, హేమలత, సునీత, ప్రియాంక, యాస్మిన్, పావని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు వెంటనే 2500 ఇవ్వాలి

## మల్లు లక్ష్మి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ 2023 డిసెంబర్ ఎన్నికల సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో బుధవారం ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పొలబోయిన వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసి ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీని అమలు చేయడాన్ని స్వాగతిస్తూనే ఆ పథకంలో భాగమైన ప్రతి మహిళకు 2500 రూపాయల నగదును అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా నేటికీ అమలు చేయలేదు. వేగవంతంగా ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల విష జ్వరాలు వేగవంతంగా విస్తరిస్తున్నాయని, ప్రభుత్వం తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి చికెన్ గునియా, డెంగ్యూ లాంటి వ్యాధులకు అన్ని ప్రైవేటు దావకానాల్లో ఉచిత వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రైవేటు దావకానాలు దోపిడీ విష జ్వరాల పేరుతో విపరీతంగా దోపిడీ పెరిగిపోయిందని, అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు.ప్రభుత్వ దావకానాలో తీవ్రమైన బెడ్స్ కొరత ఉందని విష జ్వరాలపై రోజురోజుకు సమీక్ష సమావేశాలు నిర్వహించి నివారణకు కృషి చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్ లో కనీసం కూడా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి పట్టించుకోవడంలేదని వారన్నారు. కనీస మౌలిక సౌకర్యాల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు.హాస్టల్స్ లో రోజువారీగా వైద్యులు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, జిల్లా సహాయ కార్యదర్శి జిట్ట సరోజ జిల్లా ఉపాధ్యక్షురాలు జిల్లా సహాయ కార్యదర్శి దైద జానకమ్మ తుమ్మల పద్మ జిల్లా సహాయ కార్యదర్శి చానబోయిన నాగమణి జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన జిల్లా సహాయ కార్యదర్శి కారంపొడి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తల్లులకు పలు అంశాలపైన అవగాహన

## సంక్షేమ అధికారి కృష్ణవేణి



భువనగిరి(తుర్కపల్లి), మేజర్‌న్యూస్ : తురక్కపల్లి మండల పరిదిలోని పల్లెపహడ్, మధాపూర్ అంగన్వాడీ కేంద్రాలలో జరిగని కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి పాల్గోన్నారు. ఈ సందర్భంగా తల్లులకు పు అంశాలపై అవగాహన కల్పించారు.ప్రతి గర్భిని తల్లి తన బిడ్డకు పోషరాహర లోపం లేకుండ చూసుకోవాలని తెల్పారు.నివారణకు ప్రతి రెండు గంటలకోకసారి ఆహారం అందించాలని,తక్కువ బరువు ఉన్న పిల్లలను సప్లిమెంటరీ సూపర్‌వైజర్ ఫీడింగ్‌లో నమోద్ చేయించి వారిని మెడికల్ ఆఫీసర్‌కు చూపించాలని తెల్పారు.బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలని తెల్పారు.బిడ్డకు ఆరు నెలలు నిండిన తరువాత అనుబంద అహరంను అందించాలని తెల్పారు.అనుబంద ఆహారంతో పాటు తల్లి పాలు కూడ ఇవ్వాలని తెల్పారు.బిడ్డకు తల్లి పాలు ఇచ్చే సమయంలో పరిశుబ్రతను పాటించాలని తెల్పారు.ప్రతి దర్భిని ఆహరం రంగు రంగు అనగా పప్పు, ఆకుకూరలు, గుడ్ల,పాలతో ఉండేలా చూడాలని తెల్పారు.అయా అంగన్వాడీ కేంద్రాలలో నిల్వ ఉన్న పోషక పదార్దాలను గుడ్లను పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రంలోనే తల్లు తినే విధంగా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమములో డిప్యూటి డిఎంఎచ్‌వో శిల్పి,మెడికల్ ఆఫీసర్లు డా॥రుచిరా,డా॥రాహూల్ కుమార్, సీడీపీవో స్వరాజ్యం రేకల,సూపర్‌వైజర్ నజీ మన్నిస పాల్గోన్నారు.

# ఆపద సమయం - ఆదుకుందాం చేయి చేయి కలపండి

## బట్టలు, దుప్పట్లు, చీరలు, చిన్నారుల దుస్తులు తోపాటు ఎవరికి తోచిన సాయం వారు చేయండి

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిపిలుపు

## ప్రభుత్వపరంగా మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యేగా నేను చేయాల్సిందంతా చేస్తాం

## నియోజకవర్గ వ్యాప్తంగా 1000 మందికి పైగా శిబిరాల్లో ఉన్నట్లు వెల్లడి





కోదాడ, మేజర్‌న్యూస్ : తుఫానుతో వచ్చిన వరద వల్ల కోదాడ నియోజకవర్గంలోని అనేకమంది నా బిడ్డలు ఆపదలో ఉన్నారు వారిని ఆదుకునేందుకు సహృదయులు స్వచ్ఛంద సంఘాల వారు చేయి చేయి కలిపి ముందుకు రావాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకోకుండా వచ్చిన వరద వలన వందలాది మంది కట్టుబట్టలతో ఇంట్లో నుంచి బయటకు వచ్చారని, ఇప్పట్లో వారు తిరిగి ఇళ్లలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, వారికోసం నియోజకవర్గంలో పలు గ్రామాల తో పాటు కోదాడ పట్టణంలోనూ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సహాయం అంది స్తున్నామని తెలిపారు. శిబిరాల్లో సుమారు వెయ్యి మందికి పైగా ఉన్నట్టు తెలిపారు. ప్రభుత్వపరంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యేగా నేను చేయవలసిన సహాయం మొత్తాన్ని చేస్తామని హామీ ఇచ్చారు. కట్టుబట్టలతో బయటికి వచ్చిన మహిళలు చిన్నారులు పెద్దల కోసం సహృదయులు వారి ఇళ్లలోని చీరలు, బట్టలు దుప్పట్లు, చిన్నారుల వస్త్రాల క్యాంప్ కార్యాలయంలో అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వపరంగా ఆహారంతో పాటు బాధితులకు సబ్బులు, మెడికల్ కిట్లు అన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇళ్లలోకి నీళువచ్చిన బాధితుల ఎవరు ఇప్పుడు ఆ ఇంట్లోకి ఎలా వద్దని,గోడలు నాని ఉన్నందువలన విలువైన వస్తువులు, సర్టిఫికెట్లను తీసుకొని బయటికి రావాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు వంగవీటి రామారావు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

***రెండవ రోజు వరద ప్రాంతాలలో పర్యటన***

ముంపు గురైన ప్రాంతాలను రెండవ రోజు బుధవారం పటంలోని 10 వార్డులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పరిశీలించారు. జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. తుఫాను వరదలు వచ్చినప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎర్రగోకుల సత్తమ్మ మృతి

## పలువురు నేతల పరామార్శ సంతాపం

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్, ఎంఆర్పి ఉద్యోగి ఎర్ర గోకుల నాగార్జున తల్లి సత్తెమ్మ అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందింది. గురువారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మోత్కుపల్లి నర్సింలు ఫోన్ ద్వారా పరమార్శించారు. రాజపేట మండలంలోని అన్ని పార్టీల నాయకులు బాధ్యులు పలువురు ప్రముఖులు మృతదేహం వద్ద నివాళులర్పించి పరమార్శించారు. అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రకృతి వైపరీత్యంతో కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాల కారణంగా కోదాడ మున్సిపాల్టీలో 34వ వార్డులో మరణించిన నాగం మురళీకృష్ణ భార్య నాగం రోజాకి, అలాగే 31 వ వార్డు కి చెందిన యరమళ్ళ వెంకటేశ్వర్లు భార్య ఈశ్వరమ్మకి చెరో 5 లక్షల రూపాయల చెక్‌లను కోదాడ శాసన సభ సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ పెద్ద వరదలలో మరణించటం దురదృష్టకరం అని, వారి లేని లోటు తీర్చలేనిదని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపినారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఆర్డీవో సూర్యనారాయణ, కమిషనర్ రమాదేవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగవీటి రామారావు, కౌన్సిలర్లు కట్టబోయిన జ్యోతి శ్రీనివాస యాదవ్, తిపిరిశెట్టి సుశీల రాజు, షాబుద్దీన్ గంధం యాదగిరి కర్రి శివ సుబ్బారావు, కల్లూరి పద్మజ, షఫీ, గుండెల సూర్యనారాయణ యాదవ్ తో పాటు పార్టీ నాయకులు సుందరి వెంకటేశ్వర్లు, బాల్ రెడ్డి, దావల్, రజనీకాంత్, గంధం పాండు, ముస్తఫా పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# నా బిడ్డల కష్టసుఖాల్లో పాలుపంచుకోండి

## వరద నష్టం పై నేటి సాయంత్రం వరకు నివేదిక ఇవ్వాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడు రాని కష్టాలు వచ్చాయి, చిత్తశుద్ధితో అధికారులు పాలుపంచుకోవాలని, ప్రభుత్వపరంగా వచ్చే సాయం వారి విధి నిర్వహణలో పొరపాట్లు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోరారు. క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో ఆమె సమీక్ష జరిపారు. వరదల వల్ల నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని నేడు సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఇచ్చే నివేదికలో ఏ ఒక్క బాధ్యతనికి అన్యాయం జరగవద్దని కోరారు. అధికారులు ఇచ్చే నివేదికను ముఖ్యమంత్రికి అందజేస్తానని, అతి త్వరలోనే అందరికీ న్యాయం జరిగే విధంగా నియోజకవర్గ ప్రజలందరికీ పెద్దది కైనా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో న్యాయం చేస్తానన్నారు. అధికారులు బాధితుల వద్దకు నేరుగా వెళ్లి మాట్లాడాలని, దెబ్బతిన్న రోడ్లను పంట పొలాలను కలవట్లను బ్రిడ్జిలను క్షుణ్ణంగా పరిశీలించి అంచనా వేయాలని సూచించారు. అంతకుముందు పట్టణంలోనీ కౌన్సి లర్లు ముఖ్య నాయకులతో సమావేశమై వారి నుంచి ఇలా జరిగిన నష్ట వివరాలను సేకరించారు. ఈ సమావేశంలో పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగవీటి రామారావు మాజీ సర్పంచులు ఏర్నేని బాబు, పారా సీతయ్య, పలువురు కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అమ్మ పద్మమ్మ పిలుపుకు అనూహ్య స్పందన



క్యాంపు కార్యాలయానికి వచ్చి స్వచ్ఛందంగా దుస్తులు ఇస్తున్న దృశ్యం



వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పద్మమ్మ

కోదాడ, మేజర్‌న్యూస్ : ఇప్పటివరకు వరదలు, ఆస్తి, ప్రాణనాష్టాలు అంటే ఏంటో కోదాడ నియోజకవర్గ ప్రజలకు తెలియదు. గతంలో ఎన్నో ప్రకృతి వైపరీ త్యాలు వచ్చిన ప్రజలు వనక లేదు తోనక లేదు, నష్టం కలగలేదు. కాగా గత నెల 31న వచ్చిన భారీ వర్షాలకు వరద తీరని నష్టాన్ని, సోకాన్ని మిగిలించాయి. ఆస్తి, ప్రాణ నష్టంతో పాటు కట్టుబట్టలతో వంద లాది మంది ప్రజలు నిరాశ్రయుల య్యారు. కట్టు బట్టలతో బయటకు వచ్చిన వారికి కనీసం తినడానికి తిండి కూడా లేని పరిస్థితి ఏర్పడింది. వారి గుండె కోతకు, వారి కన్నీటికి చలించిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు అమ్మ అయినా ఎమ్మెల్యే పద్మావతమ్మ హృదయం కలిసి వేసింది. దీంతో ప్రభుత్వ పరంగా చేయాల్సిన పనులు, సహాయం చేస్తూనే, కట్టు బట్టలు కోల్పోయిన బిడ్డల కోసం అమ్మ ఒక పిలుపునిచ్చారు. ఆమె పిలుపు ఒక ప్రభంజనమై అనుహ స్పందన లభించింది. అనేకమంది ప్రజలు, స్వచ్ఛందల సంఘాల వారు అన్ని రకాల బట్టలు స్వచ్ఛందంగా క్యాంప్ కార్యాలయానికి తీసుకొచ్చి ఇస్తున్నారు. అది అమ్మ మాట అంటే గౌరవం. స్వచ్ఛందంగా వచ్చిన దుస్తులను సర్వం కోల్పోయిన తొగర్రాయి, కూచిపూడి గ్రామాలతోపాటు కోదాడ పట్టణంలోని వరదలో నీట మునిగి నా బాధితులకు దుస్తులను పంపిణీ చేసేందుకు అమ్మ ఎమ్మెల్యేఒక ప్రణాళి కను రూపొందించింది. వరదతో నిరాశ్రయమైన బాధితుల కోసం అమ్మ చేస్తున్న అహర్నిశల కృషికి ఇప్పటికే పలువురు నుండి ప్రశంసలు అందుతున్నాయి. ఇది కదా ఒక ప్రజా ప్రతినిధి ప్రజలను సొంత బిడ్డలుగా భావించి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న ఓ మహిళ ఎమ్మెల్యే కృషికి ప్రజలు నీరాజనం పలుకుతున్నారు.

# ప్రప్రథమ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత మారం పవిత్ర

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణం పరిధిలోని బాలాజీనగర్‌లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాభై యెనిమిది సంవత్సరాల కళాశాల చరిత్రలో తొలిసారిగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ప్రకటించి, పెన్‌పహాడ్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న మారం పవిత్రను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంకు ఎంపిక చేసి గురువారం గురుపూజోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.చందా అప్పారావు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఆమెను పురస్కారం తో ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం ఈ పురస్కారం ఒక ఉత్తమ ఉపాద్యాయులకి అందచేయ బడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలియ జేశారు. ఎంతో ఉన్నతమైన కేఆర్‌కు డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మొదటిసారిగా ఉత్తమ ఉపాధ్యాయులుగా తాను ఎంపిక కావడం తన అదృష్టమని ఈ సందర్భంగా మారం పవిత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు సత్యవాణి దా.నందిగామ నిర్మల కుమారి, వి.వి.రెడ్డి, సైదులు, సైదమ్మ సుమలత, శ్రీ లక్ష్మీ, విజాకర్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎలిమినేటి జంగారెడ్డి



## సొంత గ్రామానికి సేవ చేయడమే నా లక్ష్యం

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పైల్వాన్‌పురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్థిక సాయం అందజేస్తున్న ఎలిమినేటి జంగారెడ్డి గురువారం ఆయన సొంత నిధులతో గౌడ కులస్తుల ప్రత్యేక ఆరాధ్య దైవమైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్థిక సహాయాలు అందజేస్తూ ఊరు కోసం సేవ చేయాలని తత్వం నాదని ఆయన అన్నారు అంతే కాకుండా మండలంలో వివిధ గ్రామాలలో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఇంకా గ్రామం కోసం మండలంలో నా వంతు సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు వ్యాపారవేతలు ప్రముఖులు నాలా ముందుకు వచ్చి వారికి తోచిన ఆర్థిక సాయం అందజేయడం వల్ల ఆర్థికంగా ఆరోగ్యంగా ఇబ్బందిగా ఉన్నవారికి మేలు జరుగుతుందని అన్నారు నేటి యువత ఈ రోజుల్లో సేవా కార్యక్రమాలు చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో కూడా రాజకీయంగా పదవుల కోసం ఎదగడానికి కానీ సామాజిక సేవలు చేయడం లేదని తనకు తోచిన సహాయం అందించి ప్రజల ఆశీర్వాదం ఉండాలని నా కోరిక అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కులస్తులు పైల్వాన్ పురం గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కేశవపురం-వెలుగుపల్లి గ్రామాల మధ్య గల బంధం

# వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి హామీ

### ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కేశవపురం, వెలుగుపల్లి గ్రామాల మధ్య గల బంధం వాగు వలన ఆ రెండు గ్రామస్తులకు జరిగే ఇబ్బందుల గురించి ముఖ్యమంత్రి కి మరియు ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. మండల పరిధిలోని కేశవపురం గ్రామములో గల బంధం వాగును సందర్శించి మాట్లాడినారు. అర్వపల్లి మండల కేంద్రంలో కస్తూరిబా స్కూలు ప్రభుత్వ పాఠశాల మునిగిపోవడం వలన విద్యార్థుల యొక్క చదువులకు ఇబ్బంది జరగడం జరిగిందన్నారు. ఈ విధంగా గత నాలుగు రోజుల నుంచి కురిసే వర్షాలకు గత ప్రభుత్వ చేసిన నిర్వాహకము వలన చుట్టు పక్కల ఉన్న ఆరు మండలాలలో చెరువులు కుంటలు తెగిపోవడం జరిగింది. నేడు వీటిని సరి చేసే బాధ్యత అంతా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుం దని తెలిపినారు. కార్యక్రమంలో తాసిల్దార్ కంటమయ్య, ఇరిగేషన్ డియి అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్, గుడిపాటి నరసయ్య, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు ఒక వరం

### చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : పే దింటి ఆడపడుచులకు కళ్యా ణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిది అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురు వారం మండలకేంద్రంలోని దేవి శ్రీ గార్డెన్‌లో మండల వ్యాప్తంగా మంజూరు అయిన 118 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదా రులకు ఆయన పంపిణి చేసి మాట్లాడుతూ పేదింటి ఆడప డుచులకు కళ్యాణ లక్ష్మి పథ కం ఎంతో ఉపయోగ పడు తుందని, ఈ పథకం వారికి ఒక వరం లాంటిది అని ఆయన అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రా మాలకు చెందిన అనారోగ్య బాధితులకు 38 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాశం సత్తి రెడ్డి కంకల కిష్టయ్య, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గూడూరు శివశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బెలిద నాగేశ్వర్, పలుసం సతీష్, వెంకన్న, గంగాపురం దైవాధీనం సాయి పాల్గొన్నారు.

# గడ్డం వెంకటేశ్వర్లకు నివాళులర్పించిన బిఎల్ఆర్ బ్రదర్స్

దామరచర్ల, మేజర్‌న్యూస్ ః గురువారం నాడు దామరచర్ల మండల కేంద్రానికి చెందిన గడ్డం వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించారు. వారి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన బిఎల్ఆర్ బ్రదర్స్.

# మిర్యాలగూడ సబ్‌కలెక్టర్‌గా నారాయణ అమిత్ బాధ్యతల స్వీకరణ

### అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి






మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః గురువారం నాడు మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో సబ్‌కలెక్టర్ అమిత్ నూతనంగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అనంతరం అధికారులతో కలిసి వినాయక చవితి ఉత్సవాలు నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుతంగా చేపట్టాలని దానికోసం అధికారులు కావాల్సిన పూర్తి భద్రత చర్యలు చేపట్టాలని సూచించడం జరిగింది. అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ అధికారులకు సహకరించి వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఉన్నత అధికారులు, సిబ్బంది పోలీస్ ఉన్నతాధికారులు అన్ని మండలాల ఎమ్మార్వోలు, రెవిన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిసిన జాన్‌పహాడ్ దర్గా ఖాదిమ్

పాలకవీడు మేజర్ న్యూస్ః సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ లను జాన్‌పహాడ్ దర్గా ఖాదిమ్(పూజారి) మర్యాదపూర్వకంగా కలిసి వారికి దట్టి కప్పి దర్గా ప్రసాదాన్ని అందించారు. జాన్‌పహాడ్ దర్గాకు నాలుగు వందల ఏళ్ల చరిత్ర ఉందని దర్గా పరిసరాలు, దర్గాకు రక్షణ కల్పించాలని కోరారు.

# ప్రజావాణిలో పోషణ్ అభియాన్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండల పరిధిలోని చింతగూడెం గ్రామ పంచా యితీలో ప్రజావాణి నిర్వహించడం జరిగింది. స్థానిక అంగన్వాడీ టీచర్ యమున ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా పోషణ-అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, గర్భిణిలు, బాలింతలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం వంటి వాటిపై అవగాహన కల్పించి తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామస్థులు, గర్భిణులు, బాలింతలు, విద్యా ర్థులు, గ్రామస్తుల అందరితో పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ ఐ.యమున ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి, గోపాలమిత్ర రాంబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెడ్ బకిట్ హెూటల్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో బస్టాండ్ ముందు నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ బకిట్ హెూటల్ రిబ్బన్ కట్ చేసి హెూటల్‌ను ప్రారంభించటం జరిగినది. కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ చైర్మన్ గౌరవ సలహాదారుడు యడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి వీరితో పాటు హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, హాలియా టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ గౌరవ సలహాదారుడు పిల్లి ఆంజనేయులు, కౌన్సిలర్లు తక్కెలపల్లి సైదులు, అన్నేపాక శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, కీసర యుగంధర్ రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్, బాబుదిన్, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, కుంటి గొర్ల శ్రీనివాస్, వర్కాల శ్రీనివాసరెడ్డి, నామలింగయ్య, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఆఫ్ సహాయం పేదలకు వరం

## ఎమ్మెల్యే శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో విడుదైలన అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం నాడు మిర్యాలగూడ క్యాంప్ కార్యాలయంలో బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల అధ్యక్షులు బాలునాయక్, కొర్ర బాలు నాయక్, బండి నాగేశ్వంరావు, గోపగాని హనుమంతు అశోక్ దస్రు నాయక్ ఉన్నారు.

# దోనిపాములలో ఋణసర్వే



చండూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని దోనిపాముల గ్రామంలో గురువారం రోజున ఇంచార్జీ ఏఓ భూతరాజు నాగార్జున రేషన్ కార్డులేని కారణంగా ఋణమాఫీ కానివారి సర్వే నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ ఋణం మాఫీ కాని రైతులు అందరు తమ కుటుంబ సభ్యుల వివరాలు దరఖాస్తు ఫారంలో నింపి నేరుగా వ్యవసాయ అధికారికి సమర్పించి యాప్ నందు కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఫోటోను అప్లోడ్ చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఈవో పద్మజ, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కొరకే గ్రామ కమిటీ

## ఎమ్మెల్యే లక్ష్యసాధనలో మనమంతా భాగస్వామ్యం కావాలి

## నాంపల్లి మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి వెల్లడి

నాంపల్లి మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నాంపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి లక్ష్యంగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు నాంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిరుమలగిరి, పసునూర్, నామ నాయక్ తండ, పగిడిపల్లి గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి, జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, యాదగిరి, అంగిరేకుల పాండు, నేరేళ్లపల్లి రమేష్, కొండల్ యాదవ్, పూల యాదగిరి, గాదెపాక నాగరాజు, కామిశెట్టి నాగరాజు, వడ్లకొండ రమేష్ యాదవ్, కోరి శివ, గాదెపాక నవీన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



గరిడేపల్లి, మేజజ్‌న్యూస్ : మండల కేంద్రమైప గరిడేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి కోటాచలం, గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డును పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌లో స్టాక్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గరిడేపల్లి సబ్ సెంటర్‌ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ తీగల నరసింహ, సూపర్‌వైజర్ వెంకటరమణ, స్టాఫ్ నర్స్ యశోధ, ఫార్మసిస్ట్ కృష్ణ, ఏఎన్ఎం కవిత, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వికలాంగులు సదరన్ సర్టిఫికెట్ పొందాలి

## గుండాల వికలాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు చేవూరి



గుండాల మేజర్ న్యూస్: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో సదరన్ క్యాంపు సెప్టెంబర్ 9 2024 రోజున స్లాట్ బుకింగ్ ఉన్నందున అర్హులైన వికలాంగులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సూచించిన నియమాల ప్రకారం ప్రతి ఒక్క వికలాంగులు ఈ యొక్క క్యాంపును సద్వినియోగం చేసుకొని స్లాట్ బుకింగ్ ద్వారా మీ యొక్క సర్టిఫికెట్ పొందగలరు. సరియైన ధృవీకరణ పత్రాలు సమర్పించి డాక్టర్ సూచనలతో సర్టిఫికెట్ పొందగలరు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

## తహసీల్దార్ శ్రీధర్, సిఐ ప్రభాకర్ రెడ్డి

బీబీనగర్, మేజర్‌న్యూస్ : కులమతాలకు అతీతంగా వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ శ్రీధర్, భువనగిరి రూరల్ సిఐ ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో స్థానిక ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల మత పెద్దలు, యువజన సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. వినాయకుని మండపాల ఏర్పాటు కోసం నిర్వహకులు పోలీసులు రూపొందించిన ఆన్‌లైన్‌లో లింక్ ద్వారా తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం జరగకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడొద్దని అన్నారు. అలాగే మండపాల వద్ద డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచా



పేల్చడం చేయకూడదన్నారు. అదేవిధంగా నిమజ్జనం రోజు అన్ని గ్రామాల్లోని వినాయక విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రశాంతంమైన వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ మనోహర్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ శ్రీనివాస్, వివిధ గ్రామాల యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అర్బన్-1 సెక్టార్ ఎరుకల బస్తీలో పలు పథకంల పై అవగాహన




భువనగిరి, మేజర్‌న్యూస్:భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ-1 ప్రాజెక్ట్ పరిది లోని సెక్టార్‌లోని ఎరుకల బస్తీ అంగన్వాడీ కేంద్రంలో గురువారం 100 రోజుల సంకల్ప్ కార్యకలపాల భాగంగా జిల్లా మహిళా సాధికరత బృందం మహిళలకు సంబందించిన హక్కులు,స్వాంత ఉపాధి పథకాలు,సుకన్య సమృద్ధి యోజన పథకం, గృహ హింస చట్టాలపై వివరించారు. ఇందులో భాగంగా అత్యవసర సమయంలో ఉపయోగించు ఉమోన్ హెల్ప్ లైన్ నెంబర్లు,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు,181,1098 గురించి వివరిచారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని గుడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమములో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఫైనాన్షియల్ లిటరసీ మనీషా,అంగన్వాడీ టీచర్ పద్మ పాల్గోన్నారు.

# సర్వర్ణగిరిని సందర్శించిన సుడిగాలి సుధీర్



భువనగిరి మేజర్‌న్యూస్:ప్రముఖ సినీ నటుడు సుడిగాలి సుధీర్ కుటంబ సమేతంగా భువనగిరి పట్టణంలోని రెండవ తిరుపతిగా వెలసిన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని స్వామి వారిని సందర్శించి,స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్బంగా అలయ కమీటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను అందించారు. ఈ సందర్బంగా సుడిగాలి సుధీర్ మాటలాడుతు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం తమ అదృష్టం అని తెల్పారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం వినతి

## నేటికి పట్టాలు పంపిణీ చేయని అధికారులు

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని తక్కెల్లపహాడ్ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాల పంపిణీ చేయడానికి గత ప్రభుత్వంలో సర్వే చేసి 55 మంది నిరుపేదలను గుర్తించారు. గ్రామ సభ నిర్వహించి 28 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. నేటికి పంపిణీ కాకపోవడంతో గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట తక్కల్లపహాడ్ గ్రామ లబ్దిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ ఇండ్ల పట్టాలు ఇస్తామని చెప్పి నేటికి 11 నెలలు కావస్తున్నా, ఇప్పటికి మాకు ఉండటానికి ఇల్లు లేవని, వర్షాకాలం కావడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మాకు డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయాలని వేడుకొంటున్నారు. అనంతరం తహసిల్దార్ పి. యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శంకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రాసేనారెడ్డిని కలసిని పాశం బాస్కర్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః సూర్యపేట జిల్లా తిరుమలగిరి పర్యటనలో భాగంగా భువనగిరిలోని న్యూవివేరా హోటల్ నందు యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు పాశం భాస్కర్ ఆద్వర్యంలో ఘనంగా స్వాగంతం పలికినారు. ఈ సందర్బంగా అయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో పోతంశెట్టి రవీందర్,మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,కౌన్సిలర్ జనగాం నరసింహ చారి,పట్టణ ప్రదాన కార్యదర్శి రత్నపురం శ్రీశైల్యం,భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్‌రెడ్డి,ప్రదాన కార్యదర్శి నాగు వినోద్,బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్,మండల ఉపాధ్యక్షులు బబ్బురి సురేష్ పాల్గోన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

### సిపిఐ నాయుడు



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః ఈ నెల 11వ తేది నుంచి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. గురువారం నాడు నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్‌లో జరిగిన సిపిఐ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ బాంచన్ నీ కాళ్లు మొక్కుతా అన్న తెలంగాణ ప్రజానికాన్ని బాంచత్ రారా నా కొడకా అనే వరకు చైతన్యపరిచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది ఆయన గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభకులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, ముగింపు కార్యక్రమానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి రావుల సత్యం, యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ఆన్‌లైన్ ప్రక్రియ గడువు పది రోజులు పెంచాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః రుణమాఫీ ఆన్‌లైన్ ప్రక్రియ గడువును పది రోజులు పెంచాలని బిఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతుల పేర్లు నమోదు ప్రక్రియ సజావుగా జరగకపోవడంతో చాలామంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చాలామంది రైతుల నమోదు ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ఇంకా 60 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. రైతుల నమోదు ప్రక్రియ సాంకేతిక సమస్యల కారణంగా ఆలస్యం అవుతుందని, గడువు పెంచి రైతులందరికి న్యాయం చేయాలని కోరారు.

### టాటా వెంకటరమణ మోటార్స్‌లో

# కర్వ్ కారును ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః పట్టణ పరిధిలోని చర్లపల్లిలో గల టాటా వెంకటరమణ మోటార్స్‌లో రోడ్డు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి టాటా వారి నూతన కర్స్ ఎస్‌యువి కూపే కారును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద టాటా మోటార్స్ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులో ఉంటే నూతన కర్వ్ కారును ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. వివిసి వీఆర్‌ఏ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వివి రాజేంద్రప్రసాద్ టాటా మోటార్స్ కంపెనీ రీజనింగ్ మేనేజర్ గోపికృష్ణ మట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతతో ప్రీమియర్ డిఫరెన్స్ హెచ్‌డి డిజైన్‌తో పరిచయం చేస్తున్నామన్నారు. టాటా మోటార్స్ వారికి కర్వ్ కారు పెట్రోల్, డీజిల్ కారులు అందుబాటులో ఉన్నాయన్నారు. 9,90,000 నుండి 26,00,000 వరకు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, టాటా మోటార్స్ డీలర్స్ ప్రిన్సిపాల్ విక్రమ్ ఆదిత్య, జిఎం శరత్ కుమార్, మేనేజర్ యాకూబ్, టీం లీడర్లు రాకేష్, రవీందర్ పాలగోని, సైదులు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, టాటా మోటార్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం. అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలువుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్‌టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్‌టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్‌టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్‌టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు.